


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక : 78 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ సోమవారం 22 డిసెంబర్ 2025



### వ్యూహం వికటించింది..

# బంధం భారమైంది!



**- 'వైఎస్' ఓట్లకు షర్మిల గండి.. - 'లిక్కర్' మచ్చతో బీఆర్ఎస్ పరేషాన్..**

**- అధికారం కోల్పోవడంలో 'సోదరీమణుల' పాత్రపై ప్రత్యేక విశ్లేషణ**





అక్షరవిజేత ఎడిటర్ డా.బి,అనిల్ కుమార్/అమరావతి/హైదరాబాద్ :రాజకీయాల్లో సెంటిమెంట్ ఎంత బలంగా పనిచేస్తుందో, అది రివర్స్ అయితే అంతకంటే వేగంగా కొంపముంచుతుందని తెలుగు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు నిరూపించాయి. ఏపీలో జగన్, తెలంగాణలో కేసీఆర్ ఇద్దరూ అజేయులుగా కనిపించినా.. తమ సొంత సోదరి/కుమార్తె చుట్టూ తిరిగిన రాజకీయ పరిణామాలే వారి పతనానికి పునాది వేశాయనేది నగ్న సత్యం.ఆంధ్రప్రదేశ్ లో చూసుకుంటే అన్న' వేసిన బాణం అన్నకే తగిలింది.

జగన్ మోహన్ రెడ్డి పతనం వెనుక షర్మిల కేవలం రాజకీయ ప్రత్యర్థిగా మాత్రమే పని చేయలేదు, ఆయన ఇమేజ్‌ను భావోద్వేగ పరంగా దెబ్బతీశారు.జగనన్న వదిలిన బాణాన్ని అని గతంలో చెప్పుకున్న షర్మిల, ఈసారి జగన్ మార్చబడ్డారు అని చెప్పడం వైఎస్సార్ అభిమానులను నైతిక దెబ్బతో ఆలోచనలో పడేసింది.

వివేకా హత్య కేసు అంశాన్ని షర్మిల తన ఎన్నికల ప్రచారంలో ప్రధాన అస్త్రంగా వాడుకున్నారు. బాబాయ్ హత్యపై ఆమె చేసిన పోరాటం జగన్ 'నైతికత'ను సామాన్య ప్రజల ముందు ప్రశ్నించేలా చేసింది.అన్నదమ్ముల ఆస్తుల వివాదం మధ్య గొడవ వీధికి ఎక్కడం, తల్లి విజయమ్మ కూడా షర్మిల వెంటే ఉండటం.. జగన్‌ను ఒక 'కఠిన హృదయుడు'గా చిత్రీకరించడానికి ప్రత్యర్థులకు అవకాశం ఇచ్చింది. ఇక తెలంగాణలో 'కుటుంబ పాలన' ముద్రకు కవితే కేంద్రబిందువు.బీఆర్ఎస్ ఓటమికి వంద కారణాలు ఉండొచ్చు, కానీ 'ప్రతికూల పవనాలు' మొదలైంది మాత్రం కవిత చుట్టూ జరిగిన వివాదాలతోనే.తెలంగాణ ఉద్యమ కాలంలో పవిత్రంగా భావించిన 'గులాబీ జెండా'పై, ఢిల్లీ మద్యం స్కామ్ - ఇమేజ్ డ్యామేజ్ లిక్కర్ స్కామ్ ద్వారా అవినీతి నీడలు కమ్ముకున్నాయి. ఇది పట్టణ ఓటర్లలో తీవ్ర వ్యతిరేకత తెచ్చింది.ధరణి భూముల వ్యవహారంతో కవిత అనుచరులు మరియు ఆమెపై వచ్చిన భూ కబ్జా ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లింది. "దొరల పాలన - కల్వకుంట్ల కుటుంబం" అనే నినాదానికి కవితపై వచ్చిన ఆరోపణలే బలం చేకూర్చాయి. ఒకప్పుడు బతుకమ్మ వేడుకల ద్వారా తెలంగాణ సంస్కృతికి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న కవిత, సెంటిమెంట్ పలచబడటం అరెస్టుల పర్వం తర్వాత రాజకీయంగా భారంగా మారారు.తమ కుటుంబ సభ్యులపై వస్తున్న ఆరోపణలను ప్రజలు నమ్మరని జగన్ మరియు కేసీఆర్ భావించడం అతిపెద్ద పొరపాటని విశ్లేషకులు చెబుతున్నారు. ఏపీలో 'సొంత చెల్లి'ని దూరం చేసుకోవడం జగన్‌కు రాజకీయంగా నష్టం చేస్తే, తెలంగాణలో 'సొంత బిడ్డ'ను కాపాడుకోవాలనే తాపత్రయం కేసీఆర్ ప్రభుత్వానికి 'అవినీతి ముద్ర' వేసింది.అతివిశ్వాసమే కొంప ముంచిందనీ విశ్లేషకులు చెబుతున్నారు.రాజకీయాల్లో రక్తం కంటే అధికారం పదిలం అనుకుంటే ఒకరు.. బంధం కోసం అధికారాన్ని పణంగా పెడితే మరొకరు నష్టపోయారు.

---

## కేసీఆర్ ఇప్పటికైనా బయటికొచ్చారు... సంతోషం!: సీఎం రేవంత్ రెడ్డి

**-అసెంబ్లీలో చర్చకు రావాలంటూ కేసీఆర్‌కు సీఎం రేవంత్ ఆహ్వానం**

**-నీటి వాటాల విషయంలో కేసీఆర్ తెలంగాణకు ద్రోహం చేశారని ఆరోపణ**

**-కృష్ణా, గోదావరి జలాల వాటాపై అసెంబ్లీలో చర్చిద్దామని ప్రతిపాదన**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రెస్ మీట్ పై స్పందించారు. హైదరాబాద్‌లో మీడియాతో చిట్ చాట్ సందర్భంగా మాట్లాడిన ఆయన, కేసీఆర్ మళ్లీ ప్రజల ముందుకు రావడం సంతోషకరమని, ఆయన అసెంబ్లీకి వచ్చి పాలనపై చర్చించాలని సూచించారు.

నీటి వాటాల విషయంలో కేసీఆర్ హయాంలోనే రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. "811 టీఎంసీల నికర జలాల్లో మనకు 299 టీఎంసీలు చాలని సంతకం చేసి, మూడు జిల్లాలకు కేసీఆరే మరణశాసనం రాశారు" అని తీవ్రంగా విమర్శించారు. ఏపీ జలదోపిడీకి కేసీఆర్ సహకరించారని, తాము 71 శాతం వాటా కోసం పోరాడుతున్నామని స్పష్టం చేశారు. జనవరి 2 నుంచి కృష్ణా, గోదావరి జలాల వాటాపై అసెంబ్లీలో చర్చిద్దామని ప్రతిపాదించారు.

"మీ పాలన, మా పాలనపై చర్చిద్దామంటే



కేసీఆర్ ముఖం చాటేస్తున్నారు. ఆయన అసెంబ్లీకి రావాలి, ఆయన గౌరవానికి ఎలాంటి భంగం వాటిల్లదు" అని హామీ ఇచ్చారు.

ప్రాజెక్టుల విషయంలో ఎన్డీఎస్ఏ సూచనలు, నిపుణుల కమిటీ సలహాల మేరకే ముందుకెళ్తున్నామని సీఎం స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ నేతలకు అనుమానాలుంటే, నిజనిర్ధారణ కమిటీని వేయడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.



## రెండేళ్లు ఆగాం... ఇక ఆగేది లేదు: కేసీఆర్

**-సుదీర్ఘకాలం తర్వాత కేసీఆర్ ప్రెస్ మీట్**

**-ఇక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తూనే ఉంటామని హెచ్చరిక**

**-భూములు అమ్మడం తప్ప ఈ ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదని విమర్శలు**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సుదీర్ఘ కాలం తర్వాత ప్రెస్ మీట్ పెట్టారు. కాంగ్రెస్ సర్కారుపై సమరశంఖం పూరించారు. రెండేళ్లు ఆగామని, ఇక ఆగేది లేదని, ఇకపై ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తూనే ఉంటామని అన్నారు. రాష్ట్రంలో ఏం జరుగుతోంది... ఈ ప్రభుత్వం ఏం చేస్తోంది? అని ప్రశ్నించారు. భూములు అమ్మడం తప్ప ఈ ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై ఉపేక్షించేది లేదని, రాష్ట్రాన్ని రక్షించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. తెలంగాణ ప్రాజెక్టులు ఎందుకు ముందుకు వెళ్లడంలేదు, ఎవరి కుట్ర ఉంది... ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ విధానాలను ఎండగడతామని కేసీఆర్ హెచ్చరించారు. గోదావరి నీళ్ల దోపిడీపై ప్రభుత్వం స్పందించడంలేదని మండిపడ్డారు. పట్టిసీమ ద్వారా ఏపీ 80 టీఎంసీల గోదావరి నీటిని వాడుకుంటోందని అన్నారు. బచావత్ ట్రైబ్యునల్ ద్వారా ఎగువ రాష్ట్రాలకు ఆ 80 టీఎంసీలు ఇస్తామని ఏపీ చెప్పిందని తెలిపారు. కర్ణాటక, మహారాష్ట్ర చెరో 20 టీఎంసీలు వాడుకుంటున్నాయని... బచావత్ ట్రైబ్యునల్ కేటాయింపులను పట్టించుకున్న వారే లేరని విచారం వ్యక్తం చేశారు. 40 టీఎంసీలు చాలని కేంద్రానికి ఎలా లేఖ రాస్తారని కాంగ్రెస్ సర్కారుపై మండిపడ్డారు. నాడు కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు పాలమూరుకు ద్రోహం చేశాయని ఆరోపించారు. ఎంత దద్దమ్మ ప్రభుత్వం అయినా పాత ప్రాజెక్టులు కొనసాగించాలని స్పష్టం చేశారు. ఇక మౌనంగా ఉండేదిలేదని, బహిరంగ సభలు నిర్వహించి నీళ్ల కోసం నిలదీస్తామని స్పష్టం చేశారు. సమైక్య రాష్ట్రంలో జరిగిన మోసం నుంచి ఇప్పటికైనా బయటపడాలంటే, కొట్లాడి మన నీటి వాటా సాధించుకోవాలని అన్నారు. ఉమ్మడి రాష్ట్రానికి చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు మహబూబ్ నగర్ జిల్లాను దత్తత తీసుకున్నాడని వెల్లడించారు. కానీ అభివృద్ధి పేరిట ఇష్టానుసారం పునాదిరాళ్లు వేశారే కానీ, అభివృద్ధి మాట మరిచారని విమర్శించారు. ఆ పునాది రాళ్లన్నీ కలిపితే ఒక ప్రాజెక్టు పూర్తవుతుందని వ్యాఖ్యానించారు. ఆ సమయంలో ఒక్క చుక్క నీరు కూడా పొలాల్లోకి పారలేదని, దాంతో పాలమూరు నుంచి ముంబైకి వలసలు పెరిగాయని వివరించారు. ఆనాడు తాను నిలదీయబట్టే చంద్రబాబు జూరాల ప్రాజెక్టు నిర్మించాడని కేసీఆర్ పేర్కొన్నారు. ఆ తర్వాత ఓ టీడీపీ ఎమ్మెల్యే బాంబులతో ఆర్డీఎస్ కాలువను పేల్చేశాడని తెలిపారు. ఆనాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటే తెలంగాణకు పెద్ద శాపంలా మారిందని, మహబూబ్ నగర్ జిల్లాకు తీవ్ర నష్టం జరిగిందని కేసీఆర్ వెల్లడించారు.

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మొదటి నుంచి తెలంగాణకు శనిలా దాపురించిందని అన్నారు.

---

## పవన్ కల్యాణ్ సిఫారసుతో రూ.35 కోట్లు కేటాయించడం హర్షణీయం: బండి సంజయ్

**-కొండగట్టు అంజన్న క్షేత్రంలో 96 గదుల సత్రం నిర్మాణం -పవన్ సిఫారసుతో నిధులు కేటాయించిన టీటీడీ**

**-దీని వల్ల భక్తులకు ఎంతో మేలు జరుగుతుందన్న బండి సంజయ్**

తెలంగాణలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం 96 గదుల సత్రం నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) రూ.35.19 కోట్లు కేటాయించడం హర్షణీయమని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సిఫారసుతో ఈ నిధులు మంజూరు కావడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. దీని వల్ల కొండగట్టుకు వచ్చే భక్తులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.

కొండగట్టు ఆలయ అభివృద్ధికి గతంలో రూ.100 కోట్లు కేటాయిస్తామని చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆయన విమర్శించారు. అలాగే ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నయా పైసా నిధులు కేటాయించకపోగా, ఆర్జిత సేవల ఛార్జీలను పెంచి భక్తులపై అదనపు భారం మోపుతోందని ఆరోపించారు.

భక్తులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదని బండి సంజయ్ విమర్శించారు. కాంగ్రెస్ పాలకులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే కొండగట్టు ఆలయానికి తగిన నిధులు కేటాయించి, అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.టీటీడీ నిధులతో నిర్మించనున్న సత్రం పూర్తయితే కొండగట్టు దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు వసతి సౌకర్యాలు మెరుగుపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.



# పోలియో రహిత సమాజమే లక్ష్యం

**- పోలియో దినం సందర్భంగా పిల్లలకు పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజులి**

అక్షర విజేత జీలుగుమిల్లి
జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు గ్రామంలో పోలియో దినం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,"పోలియో వంటి ప్రాణాంతక వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి తల్లి%-%తండ్రి బాధ్యతగా పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి. ఆరోగ్యవంతమైన భవిష్యత్ కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలోజనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము,అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీనివాస్,
తోట బాలు,డిప్యూటీ డీఎంహెచ్ఓ సురేష్,జిల్లా మలేరియా అధికారి,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ రామచంద్ర మిషన్ వారి ఆధ్వర్యంలో కామయ్యపాలెం లో ప్రపంచం ధ్యాన దినోత్సవం

**-ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**

అక్షర విజేత జీలుగుమిల్లి
ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెం గ్రామం లోప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలో శ్రీ రామచంద్ర మిషన్ వారి ఆధ్వర్యంలో హార్ట్‌ఫుల్‌నెస్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ధ్యానం మనసుకు ప్రశాంతతను అందించడమే కాకుండా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని, నేటి ఒత్తిడితో కూడిన జీవనశైలిలో ప్రతి ఒక్కరూ ధ్యానాన్ని అలవాటు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ధ్యానం ద్వారా వ్యక్తిగత జీవితం మాత్రమే కాక సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, గ్రామ అధ్యక్షులు బండారు అనిల్ కుమార్, జీలుగుమిల్లి సొసైటీ అధ్యక్షులు సరిపెల్లి సత్యనారాయణ రాజు, అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, కూటమి నాయకులు గూడెల్లి లక్ష్మీనారాయణ, గూడపాటి అరుణ్ కుమార్, బండారు ధనబాబు, టీడీపీ మండల అధ్యక్షులు పానుగంటి శ్రీనివాస్,తోట బాలు,
వెల్నెస్ సెంటర్ కోఆర్డినేటర్ బద్దె ముత్యాలరావు, జోనల్ ఇంచార్జ్ అప్పారావు, వాలంటీర్లు రావుల సత్యనారాయణ, బద్దె వెంకటేశ్వరరావు,రావుల సర్వేశ్వరరావు, పేరం ఐతమ్మ రాజు, కుసినే రవి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




# జిహెచ్ఎంసి నుండి 8కిలోమీటర్ల వరకు ఉన్న గ్రామాలకు ఎచ్ఆర్ఎను మంజూరు చేయాలి.

**అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి (లోకల్ బాడీస్)ని కలిసి కోరిన తపస్ జిల్లా శాఖ.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
తపస్ రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం జిహెచ్ఎంసి నుండి ఎనిమిది కిలోమీటర్ల వరకు ఉన్న గ్రామాలకు కూడా 24 శాతం ఎచ్ఆర్ఎ ను మంజూరు చేయాలని రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి (లోకల్ బాడీస్)ని కలిసి ప్రాతినిధ్యం చేయడం జరిగింది. అదే విధంగా రంగారెడ్డి జిల్లా డిటీఓ యాదగిరిని కలిసి జిహెచ్ఎంసి పరిధిలోకి వచ్చే ప్రభుత్వ ఉద్యోగులకు ఉపాధ్యాయులకు సిసిఎ ను కూడ మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ రంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు కోట్ల కాశీరావు, ప్రధాన కార్యదర్శి పూజరి రమేష్, ఇబ్రహీంపట్నం మండలం అధ్యక్షులు వడ్ల రాజేందర్ లు పాల్గొన్నారు.



# పల్లెల అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యం

అక్షర విజేత గజ్వేల్:
సిద్దిపేట జిల్లా మరూక్ మండలం బావనందపూర్ గ్రామ సర్పంచ్ నరిగే సత్తమ్మ, రమేష్ స్థానిక ఎన్నికల్లో గ్రామస్తులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రమాణ స్వీకారనికి ముందే హామీ నెరవేర్చారు. భావనందపూర్ గ్రామ ప్రజల కోసం గ్రామంలో త్రాగునీటి సమస్య ఉందని భావించి గ్రామంలో బోరు వేసి త్రాగునీటి సమస్య తీర్చారు. దీంతో గ్రామంలోని ప్రజల త్రాగునీటి దాహార్తి సమస్య తీరింది అంటూ గెలిచిన వెంటనే గ్రామంలో త్రాగునీటి సమస్య పరిష్కరించినందుకు గాను గ్రామస్తులు గ్రామ సర్పంచ్ నరిగే సత్తమ్మ, రమేష్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నరిగే సత్తమ్మ, రమేష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి యే లక్ష్యంగా, గ్రామంలో బాధ్యతాయుతంగా పనిచేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలు ఇంతవరకు తమపై చూపిన ఐక్యత, సహకారం ఇదే విధంగా కొనసాగించాలని ఆశిస్తున్నాను అంటూ ఆశాభావం వ్యక్తం చేశారు. మన భవనందాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కష్టపడి పనిచేస్తానని అన్నారు.



# సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ప్రమాణస్వీకార మహోత్సవ ఆహ్వానం

**-గ్రామ సర్పంచ్ నీరుడి శ్రావణి సాయిలు**

అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:
ఉత్తలూరు గ్రామ ప్రగతిలో భాగస్వాగం కావాలని ప్రమాణ స్వీకార మహోత్సవ ఆహ్వానం నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పెద్ద శంకరంపేటమండల పరిధిలోని ఉత్తలూరుగ్రామంలో సోమవారం 10గం, ప్రమాణ స్వీకారోత్సవం పాల్గొని గ్రామం అభివృద్ధిప్రస్థానంలో సరికొత్త అధ్యాయం మొదలుకాబోతుంది. ఉత్తలూరు గ్రామస్తులకు. పెద్దలకు, మాజీ ప్రజా ప్రతినిధులకు, మిత్రులకు యువతి, యువకులకు, నా శ్రేయోభిలాషులకు, నాపై ఉంచిన నమ్మకాన్ని గౌరవిస్తూ,మన గ్రామ అభివృద్ధికి తోడుగా అడుగులు వేస్తూ,
మీ ఆశీర్వాదాలతో సేవలందించేందుకు ఈ శుభ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారంలో మీరందరూ పాల్గొని మీ దీవెనలు అందించాలని మనస్ఫూర్తిగాకోరుకుంటున్నా మీ ఉత్తలూరు గ్రామ సర్పంచ్ నీరుడిశ్రావణి సాయిలు.





# జిమ్ అండ్ ఫిట్నెస్ సెంటర్‌ను ప్రారంభించిన మర్రి నిరంజన్ రెడ్డి.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
మారుతున్న మనిషి జీవన శైలికి వ్యాయామం చాలా అవసరం అని మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని టీసిఎస్ ప్రక్కన జిమ్ అండ్ ఫిట్నెస్ సెంటర్ జి.వి ఫిట్నెస్ ఏరినాను ఆదివారం టిపిసిసి సభ్యులు, ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న మనిషి జీవన శైలికి వ్యాయామం చాలా అవసరం అన్నారు. ప్రతి రోజు వ్యాయామం చేయడం ద్వారా శారీరక దృఢత్వం తో పాటు మానసికంగా ఆరోగ్యం పెరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాకులు జి.వెంకటప్రసాద్, రవిరాజ్, నాయకులు కోరే జంగయ్య, పాండు రంగారెడ్డి, పల్లె గోపాల్ గౌడ్, పల్లె రజనీకాంత్ గౌడ్, బంద రాజు, మైపాల్, ప్రభాకర్ రెడ్డి, పల్లె శ్రీకాంత్ గౌడ్, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లు ప్రజాసేవకు వారధులు.... నాయకులు అభివృద్ధి లక్ష్యం గా పనిచేయాలి!....

**-పతికే రాజేందర్.**



అక్షరవిజేత మామడ:ఇటీవల జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో ఆయా మండలాల్లోని గ్రామాలకు చెందిన చౌకధరల దుకాణాల రేషన్ డీలర్లు సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులుగా గెలుపొందడం జరిగింది. రేషన్ డీలర్ల సంక్షేమసంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షుడు పతికే రాజేందర్ కార్యవర్గ సభ్యులతో కలిసి స్థానిక ఫంక్షన్ హాల్ లో నాయకులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రాజేందర్ ఇతర కార్యవర్గ సభ్యులు నాయకులుగా ఎన్నికైన రేషన్ డీలర్లు,వారి కుటుంబసభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ...రాజకీయాల్లో లీడర్లు వస్తూ పోతూ ఉంటారు కానీ ప్రజాసేవకై డీలర్లు శాశ్వతంగా ఉండిపోతారని, ప్రభుత్వం నుండి అందే సంక్షేమ పథకాలను అర్హులందరికీ సక్రమంగా అందేలా నూతనంగా ప్రజానాయకులుగా ఎన్నికైన డీలర్ మిత్రులు బాధ్యత వహించాలని వివరించారు. ఇంకా ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మౌలానా,జాదవ్ చంద్రకాంత్, అనంతుల రాజేందర్,దశరథ్,నారాయణరెడ్డి, గంద్రత్ ప్రవీణ్,పోల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ఎవరైనా కాంగ్రెస్ నాయకుల జోలికి వస్తే ఊరుకునేది లేదు - వత్తుల రఘుపతి

**306 లో భూములు కోల్పోయిన రైతులకు అన్యాయం చేసిన ఎమ్మెల్యే సబిత ఇంద్ర రెడ్డి**

**సబితా ఇంద్రారెడ్డి మా కాంగ్రెస్ నాయకుల జోలికి వస్తే ఊరుకునేది లేదు : కాకి ఈశ్వర్**

అక్షర విజేత మహేశ్వరం
మహేశ్వరం మండల కేంద్రంలోని కాకి ఈశ్వర్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రఘుపతి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నటువంటి అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక అలాగే మా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు, హయంలో మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కేఎల్ఆర్, తీసుకొస్తున్నటువంటి అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక మహేశ్వరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్ కి పోటీ చేసిన కాకి ఈశ్వర్ ముదిరాజ్,ను కక్ష పూర్వకంగా బి ఆర్ ఎస్ నాయకులు అందరూ ఏకమై కాకి ఈశ్వర్,పై కొన్ని తప్పుడు ప్రచారం చేసి గ్రామస్తులకు మబ్బు పెట్టి ఓట్లు వేయించుకున్నారు కాకి ఈశ్వర్, గెలిస్తే బి ఆర్ ఎస్ నాయకులు చేస్తున్న అక్రమాలు భూ కబ్జాలు ఇలాంటివి ఇంకా ఎన్నెన్నో అక్రమాలనుబయటపెడతాడని కక్ష పూర్వకంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ,తో పని చేసిన కాకి ఈశ్వర్ సర్పంచి అయ్యి ఆమె పక్కన కూర్చోవాల్సి వస్తుందని. ఆమె దగ్గర ఉన్న ఏ ఒక్కరు ఎదగడానికి ఉండదు . గతంలో నేను కూడా సర్పంచిగ పోటీ చేస్తే నన్ను కూడా ఇలాగే చేశారు, సబితా ఇంద్రారెడ్డి, నీవు కాంగ్రెస్ పార్టీలో నుంచి గెలిచి టీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లలేదా మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ నాయకులు అంటే మీకు అంత చులకనగా ఉందా ఇప్పటికైనా తెలుసుకో సబితా ఇంద్రారెడ్డి, మా పై చేస్తున్న అరాచకాలు మీ నాయకులు చేస్తున్న అక్రమాలను బయటపెడతాం మీలాగా ఓటర్లకు డబ్బులు పంచి మద్యం పంచి వాళ్లను భయభ్రాంతులకు గురిచేసి ఓటు వేయించుకుని సర్పంచ్ గెలుచుకున్నది ముఖ్యం కాదు గెలిచింది కాదు మీరు కూడా మీ ఎమ్మెల్యే పదవి కోసం గతంలో కుల సంఘాలకు అలాగే రోడ్డుపై దుకాణాలు కోల్పోయిన వారికి ప్లాట్లు ఇస్తానని చెప్పి ఎమ్మెల్యేగా గెలిచా వు గెలిచిన తర్వాత ఏమైంది ప్లాట్లు ఇవ్వలేదు వాళ్లకేదో పట్టా సర్టిఫికెట్ ఇచ్చారు కబ్జా చూపించలేదు ఇప్పటివరకు ఏమైంది మీ టిఆర్ఎస్ వాళ్ళు చేస్తున్న రాజకీయం ఇది ప్రజలను మోసం చేసి మీరు పదవులు చేస్తున్నారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అలా కాదు చెప్పిన మాట చేసి చూపిస్తుంది అని సబితా ఇంద్రారెడ్డి,కి తెలియజేశారు. కాకి ఈశ్వర మాట్లాడుతూ నాపై బి ఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి నవీన్ ఓడిపోతాడని తెలిసి వాళ్లు అన్ని సర్వేలు చేయించుకుని సర్వ ప్రకారం కాకి ఈశ్వర్,గెలుస్తాడని తెలుసుకొని కాకి ఈశ్వర్, సర్పంచిగా గెలిస్త మేము చేస్తున్న అక్రమాలు అరాచకాలు బయటికి తీస్తాడని ప్రజలకు రాత్రికి రాత్రి డబ్బులు పంచి మాపై విమర్శమైన తప్పుడు ప్రచారం చేసి ఓటు వేయించుకున్నారు కానీ నేను ఓడిపోయినా గ్రామానికి సేవ చేస్తా మేము అధికారంలో ఉన్నాం కాబట్టి గ్రామానికి అభివృద్ధి పనులు తీసుకొస్తాను కానీ టిఆర్ఎస్ నాయకులను ఏ ఒక్కరిని నాపై తప్పుడు సర్వే గానీ తప్పుడు ప్రచారం చేసిన వాళ్లను వదిలిపెట్టే ప్రసక్తే లేదని అవసరమైతే ఎన్నికల అధికారి దగ్గరికి వెళ్లి నాపై తప్పుడు ప్రచారం చేసిన బి ఆర్ఎస్ నాయకులపై కఠినమైన చర్య తీసుకుంటానని కాకి ఈశ్వర్, మీడియా ముఖ్యంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కున యాదయ్య. వత్తుల రఘుపతి. కాకి ఈశ్వర్ ముదిరాజ్. శివగంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లె కుమార్. జావీద్. బంగారు గళ్ళ లాజర్. వార్డు మెంబర్ మక్కాజి. దోమ శ్రీనివాస్ రెడ్డి , జంగయ్య, సుభాష్, చందు, దేవేందర్, చందు ముదిరాజ్, సేవాదళ్ అధ్యక్షుడు హరికృష్ణ ముదిరాజ్. మహేశ్వరం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# గాంధీ పేరు తొలగించడం దారుణం

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :
కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ ఫొటో, పేరును తొలగించినందుకు ఆదివారం కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ లో డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, నగర అధ్యక్షులు రామకృష్ణ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐసీసీ, పీసీసీ ఇచ్చిన పిలుపుమేరకు నిరసన తెలుపమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా పేదల కోసం ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చిందని, కేంద్ర ప్రభుత్వం ఈపథకాన్ని నీరుగారుస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వాటాను తగ్గించి రాష్ట్ర ప్రభుత్వాల వాటాను పెంచిందని గుర్తు చేశారు. ఇప్పటికే ఉపాధి హామీ పథకంలో రోజువారి కూలీ పనిని తగ్గించిన ఘనతను బిజెపి మూటగట్టుకుందని ఆరోపించారు. కేంద్రం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ఇప్పటికీ ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందన్నారు. దేశానికి స్వాతంత్రం సాధించి పెట్టిన మహనీయులను బీజేపీ పార్టీ అవమానిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు మానాల మోహన్ రెడ్డి, తాహిర్బిన్ హందన్, కేశ వేణులతో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వార్డు మెంబర్ గా గెలుపొందిన దివ్యాంగ అభ్యర్థికి ఘన సన్మానం

చేర్యాల,డిసెంబర్22(
సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం కొత్తదొమ్మాట గ్రామానికి చెందిన దివ్యాంగుడు,తెలంగాణ వికలాంగుల వేదిక సంఘం గ్రామ ఉపాధ్యక్షుడు తాండ్ర సత్తయ్య ఎనిమిదవ వార్డుకు నామినేషన్ వేసి పోటీలో ఎవరి సపోర్టు లేకుండా ఒక్కరే నీతి నిజాయితీగా నిలబడి అత్యధిక మెజారిటీతో గెలుపొందగా తెలంగాణ వికలాంగుల వేదిక సంఘం దివ్యాంగులు శనివారం గ్రామానికి వెళ్లి శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేసి స్వీట్లు పంచారు.అనంతరం వారు మాట్లాడుతూ టీవీవి సంఘం గ్రామ ఉపాధ్యక్షుడు సత్తయ్య అత్యధిక మెజారిటీతో గెలుపొందడం తమకు గర్వంగా ఉందని,గెలిపించిన ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదములు తెలుపుతున్నామని,అలాగే ప్రతి ఊర్లో దివ్యాంగులకు రాజకీయాల్లో అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు.

**దూల్మిట్ట గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్ ను సత్కరించిన దివ్యాంగులు**

తెలంగాణ వికలాంగుల వేదిక సంఘం సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు శనివారం దూల్మిట్ట గ్రామానికి వెళ్లి ఇటీవలే జరిగిన ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్ గునుకుల లీల,ఉప సర్పంచ్



తుషాలపురం రాజు,3వవార్డ్ మెంబర్ మన్నె కవిత లను దివ్యాంగులు కలిసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం టీవీవి సంఘం సిద్దిపేటజిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్ ఆధ్వర్యంలో జరగగా వారు మాట్లాడుతూ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు మెంబర్ కు అభినందనలు తెలిపారు.అలాగే గ్రామ సర్పంచ్ పదవి బాధ్యతలు తీసుకొని అన్ని పనులతో పాటుగా పేద బడుగు బలహీన వర్గానికి చెందిన కుటుంబాలకు అలాగే వృద్ధులకు వికలాంగులకు ప్రభుత్వ పథకాలలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని,అలాగే పేదవారికి తమ సొంత నిధులతో ఆర్థిక సహాయాలు చేయాలని సర్పంచ్ ను కోరారు.అలాగే ఆ గ్రామ దివ్యాంగుడు తల్లిదండ్రులు లేని నిరుపేద కుటుంబీకుడు తమ్మడి



రాజు కు ఇందిరమ్మ ఇళ్లు సాంక్షన్ చేయాలని వార్డు మెంబర్ ని,అలాగే బ్రతుకుదెరువుకు కిరాణం షాప్ ను ఏర్పాటుచేసి ఆదుకోవాలని సర్పంచ్,ఉపసర్పంచ్ లను వేడుకున్నారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ఒక బాధ్యతగా తీసుకొని షాపును ఏర్పాటు చేస్తామని,ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వికలాంగుల వేదిక సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మేకల సమ్మయ్య,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బొట్ల సుమతి,సిద్దిపేట జిల్లా గౌరవాధ్యక్షులు పర్వతం మల్లయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్,సభ్యులు వేచరేణి బిల్లం భూమయ్య,విహెచ్పిఎస్ సంఘం సీనియర్ నాయకులు మోటం గణేష్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కృష్ణభక్తిభావనతోనే ఆధ్యాత్మిక స్థితి





జహీరాబాద్, డిసెంబర్ 21:)
కృష్ణభక్తిభావనలో పరిపూర్ణ స్థితిని కలిగినట్టి వాడే దివ్యమైన ఆధ్యాత్మిక స్థితిలో కొనసాగుతాడని సంగారెడ్డి జిల్లా కంది హరేకృష్ణ టెంపుల్ ప్రతినిధి శ్రీ గోకులేష్ ప్రభుజీ వ్యాఖ్యనించారు. జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు పట్టణం లోని మహీంద్రా కాలనీ శ్రీ వెంకటేశ్వరాలయంలో 186 వ నగర సంకీర్తన అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సత్సంగ సమావేశంలో భక్తులనుద్దేశించి ప్రవచించారు. మనోజనీతమైన సర్వ విధ కామములను త్యజించినపుడే ఈ స్థితి సాధ్యపడుతుందని పేర్కొన్నారు. కృష్ణ భక్తిలో నియుక్తుడైన మనిషికి ఇంద్రియ పరమైన కోరికలు అణచివేయబడుతాయన్నారు. శ్రీకృష్ణుడి దాసుడిగా మారినప్పుడే భక్తుడు ఆత్మ, జీవాత్మ, పరమాత్మ గురించి అవగతం అవుతుందని చెప్పారు. శ్రీల ప్రభుపాదుల ఆదేశానుసరం ప్రతి సంవత్సరం గీతా మాసం సందర్భంగా భగవద్గీత పుస్తకాలను వివిధ ప్రాంతాల భక్తులకు అందజేయాలనీ, ఇదే క్రమంలో నగర సంకీర్తన బృందాన్ని కోరారు. నిద్రావస్థలో ఉన్న యువతను ఆధ్యాత్మికత వైపు మల్లించడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అంతకు ముందు మహీంద్రా కాలనీలోని వివిధ కూడళ్ళలో నృత్యాలు చేస్తూ రసరామ్య గీతాలతో శోభాయాత్ర నిర్వహించారు. హుగెల్లి లోనూ పల్లె సంకీర్తన జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామంలోనూ ఆ గ్రామ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో పల్లె సంకీర్తన వైభవంగా జరిగింది. ఆంజనేయ ఆలయజం నుండి శోభాయాత్ర బయలు దేరి పల్లె పరిసరాలను కలియ తిరుగుతూ శోభాయాత్ర జరిపారు. హరినామ స్మరణతో గ్రామమంతా మారుమోగింది.

# మహిళలకు గుడ్ న్యూస్..

## తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం..!

హైదరాబాద్)
తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. మహిళా ప్రయాణికులకు ప్రత్యేక కార్డులు పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఇవాళ(ఆదివారం) ప్రజా భవన్‌లో ఆర్టీసీ, బీసీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో పలు కీలక అంశాలపై చర్చించారు. అనంతరం సంక్షేమ పథకాల అమలుపై కీలక సూచనలు చేశారు.

**లాభాల్లోకి ఆర్టీసీ: మల్లు భట్టి విక్రమార్క**

మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందని వ్యాఖ్యానించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా రూ.255 కోట్ల ట్రిప్స్ పూర్తి అయ్యాయని పేర్కొన్నారు. పీఎం ఈ- డ్రైవ్ కింద హైదరాబాద్‌కు 2,800 ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయని, నిజామాబాద్, వరంగల్‌కు 100 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించామని తెలిపారు. ఆర్టీసీ పీఎఫ్ బకాయిలు రూ.1,400 కోట్ల నుంచి రూ.660 కోట్లకు తగ్గించామని పేర్కొన్నారు. వచ్చే విద్యా సంవత్సరం తొలి రోజునే పుస్తకాలు, యూనిఫాంలు, షూస్ పంపిణీకి చర్యలు చేపట్టామని తెలిపారు. నాయీ బ్రాహ్మణ, రజక సంఘాలకు ఉచిత విద్యుత్ బిల్లుల నెలవారీ విడుదల చేస్తున్నామని అన్నారు. 100 ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు ఒకేసారి అనుమతి ఇచ్చామని.. ఇందుకోసం




కార్పొరేట్ స్థాయి భవనాల నిర్మాణం చేస్తున్నామని వివరించారు. గురుకులాల కోసం రూ.152 కోట్లు విడుదల చేశామని తెలిపారు. 30 వేల కాటమయ్య రక్షణ కిట్లు పంపిణీ చేశామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు

## సర్పంచ్ ఉపసర్పంచ్ సన్మాన కార్యక్రమం వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర కమిటీ

వాజేడు)
వాడ బలిజ సేవా సంఘం మాజీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చింతూరు వెంకటరావు ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు డర్ర దామోదర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గగ్గూరి రమణయ్య మాట్లాడుతూ మన వాడబలిజ కులం తరపున ఎన్నిక కాబడిన గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు ఎన్నికైనా అభ్యర్థులను



రాష్ట్ర కమిటీ సభ్యులు ఆదివారం వెంకటాపురం చర్ల మండలలో గెలుపొందిన సభ్యులను ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా వాడబలిజ సేవా సంఘం నాయకత్వం వారి ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఈ ఐక్యతను కొనసాగించాలని రాబోయే ఎన్నికలను జడ్పిటిసి ఎంపిటిసి లను కూడా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అవకాశం ఉన్నచోట పొత్తులు పెట్టుకొని లేని చోట మన ఐక్యతను చాటి ముందుకు సాగాలని ఈ సందర్భంగా తెలియజేసినారు ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర సీనియర్ నాయకులు ముఖ్యసలహాదారి తోట మల్లికార్జునరావు, వాజేడు మండలం అధికార ప్రతినిధి బొల్లె ఆదినారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోట ప్రశాంత్, చర్ల మండల అధ్యక్షులు ఎర్రావుల ప్రేమ్ మామార్ తదితర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

## దర్భగూడెం లో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హిందూ ధర్మ సమ్మేళనం.

జీలుగుమిల్లి
ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం దర్భగూడెం లో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హిందూ ధర్మ సమ్మేళనం మహా సభ ఏర్పాటు చేయడం జరిగింది
ఈ కార్యక్రమంలో కామయ్యపాలెం దత్త పీఠాధిపతి శ్రీ శ్రీ అనఘా నంద స్వామీజీ, జిల్లా ఆర్ఎస్ఎస్ సంఘ చాలక్ గడ్డమణగు సత్యనారాయణ, ఆధ్యాత్మికవేత్త శ్రీమతి మాదిరాజు శారద, ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రచార ప్రముఖ్ సిహెచ్ పివి మూర్తి,.. లు వేదిక మీద ఉన్నారు. ఈ కార్యక్రమానికి ముందు గోమాత పూజ, భరతమాత పూజ, చిన్నారి. దామిని శ్రే జ.. చే నృత్య రూపకం, హరే శ్రీనివాస్ వారిచే కోలాటం.. వంటి సంస్కృతిక కార్యక్రమాలు జరిగినాయి. ఈ కార్యక్రమంలో.. పులగం సుబ్బారెడ్డి, కోటిరెడ్డి, శ్రీమతి రాజకుమారి, కంచర్ల పాండు, తెల్లం వెంకటేశ్వరరావు, ఊకా సూర్య చంద్ర రావు, తమ్మ న సాంబ, ఏలూరి చందు, బొంతు రామకృష్ణ,చాట్రాతి ప్రసాద్, కే ఎల్ ఎం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. మహిళలు విశేషంగా పాల్గొన్నారు. వేదుల జనార్ధన రావు.

## ఈదుల పల్లి లో చీరల పంపిణీ

ఝరాసంగం
సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం ఈదుల పల్లి గ్రామం లో మాజీ ఉప సర్పంచ్ యేసయ్య శాంతమ్మ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం మహిళలకు చీరలను పంపిణీ చేశారు..స్థానిక చర్చిలో పాస్టర్ సుమన్ చేతుల మీదుగా మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో సంఘ పెద్దలు మరియు సంఘాస్తులు తదితరులు పాల్గొన్నారు.



## వాహనదారులకు జోగిపేట ఎస్సై - కీలక సూచనలు

జోగిపేట్ /ఆందోల్)
ఆందోల్ నియోజకవర్గం మండల వాహనాదారులు కాకుండాచుట్టూ మండలాల వాహనదారులు జాగ్రత్త వహించాలి అత్యంత స్వల్ప ఉష్ణోగ్రతలు దట్టమైన పొగ మంచు నేపథ్యంలో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని జోగిపేట ఎస్సై పాండు సూచించారు పొగ మంచు కారణంగా రాత్రి తెల్లవారుజామున రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని నిర్లక్ష్యం



ప్రాణాంతకం కావచ్చు అని అత్యవసరమైతే తప్ప ఈ ఈ సమయంలో ప్రాణాలు చేయవద్దని తప్పనిసరి అయితే నెమ్మదిగా జాగ్రత్త గా నడపాలని సూచించారు హెడ్లైట్ పగల్ లైట్ వాడాలని ప్రయాణానికి ముందు వాహనాన్ని తనిఖీ చేసుకోవాలని డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ఫోన్ వాడద్దని సూచించారు జోగిపేట ఎస్సై పాండు తెలిపారు.

## మాజి మంత్రి హరీష్ రావు కు శుభకార్యానికి ఆహ్వానించిన బీఆర్ఎస్ నాయకులు

జహీరాబాద్)
జహీరాబాద్: సంగారెడ్డి జిల్లా శాసనసభ పరిదిలో భాగమైన మండలంలోని శేకపూర్ గ్రామానికి చెందిన ఫెరోజ్ ఖురేషి వివాహాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ సభ్యులు తన్నీరు హరిష్ రావు కు కలిసి వివాహానికి హాజరు



కావాల్సిందిగా నూతనంగా ఎన్నికైన శేకపూర్ గ్రామ సర్పంచ్ మొహమ్మద్ చేష్మోద్దీన్ తో కలిసి ఆహ్వానాన్ని అందించారు. ఆహ్వానాన్ని అందుకున్న మాజి మంత్రి 24 వ తేదీన శేకపూర్ గ్రామంలో జరిగే వాలిమ వేడుకల్లో తప్పకుండా హాజరవుతాని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మొహమ్మద్ చెష్మోద్దీన్, నాయకులు మొహమ్మద్ షౌకత్ అలీ, కుసంగి సద్దాం, మాక్సుద్ ఖాన్, ఇస్మాయిల్ బిలాల్ పూర్, ఫెరోజ్ ఖురేషి, మొహమ్మద్ సాజిద్, మొహమ్మద్ ఖలేద్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక బాధ్యత మరియు ప్రజల రక్షణలో విజయనగరం జిల్లా పోలీసులు



నేటి నుంచి – విజయనగరం: జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ వారి ఆదేశాల మేరకు మహిళా పోలీసు స్టేషన్ డిఎస్పీ ఆర్.గోవిందరావు, సిఐ ఈ.నర్సింహామూర్తి, ఎస్ఐలు మరియు సిబ్బంది కలిసికట్టుగా పట్టణంలో ఎంప్లాయిమెంట్ ఆఫీస్ దగ్గర బ్యాంక్ కాలనీలో ఉన్నటువంటి పార్కును ప్రజలకు సౌకర్యవంతంగా ఉండే విధంగా సుందరంగా తీర్చిదిద్దారు. వివరాల్లోకి వెళితే %–% విజయనగరం పట్టణంలో ఎంప్లాయిమెంట్ ఆఫీస్ దగ్గర బ్యాంక్ కాలనీలో ఉన్నటువంటి పార్కులో నిత్యం వృద్ధులు, మహిళలు, ప్రజలు వాకింగ్ మరియు జాగింగ్ చేస్తూ, అక్కడ సేదతీరుతూ ఉంటారు. అయితే ఈ పార్కును చాలా రోజుల నుండి ఎవరూ పట్టించుకోకపోవడంతో అక్కడ వాకింగ్ మరియు జాగింగ్ చేస్తున్న వృద్ధులు, మహిళలు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రులు లైటింగ్ లేక అక్కడ అసాంఘిక కార్యక్రమాలు కూడా జరిగే అవకాసం వుందని ఆందోళన చెందుతున్నారన్నారు. ఈ రోజు విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్‌లి వారి ఆదేశాల మేరకు సామాజిక బాధ్యత మరియు ప్రజల రక్షణలో భాగంగా మహిళా పోలీసు స్టేషన్ డిఎస్పీ ఆర్.గోవిందరావు, సిఐ ఈ.నర్సింహామూర్తి, ఎస్ఐలు మరియు సిబ్బంది కలిసికట్టుగా స్వయంగా శ్రమదానం చేసి, పార్కులో ఉన్న చెత్తను తుడిచి, గుబురుగా ఉండే చెట్టు కొమ్మలను కొంచెం కట్ చేసి, రంగులు వేసి, అక్కడ ఉన్న అబ్దుల్ కలాం విగ్రహాన్ని నీటితో కడిగి శుభ్రపరిచారన్నారు. అనంతరం పార్కులో వాకింగ్ చేసిన తర్వాత ప్రజలు కూర్చునే విధంగా నాలుగు సిమెంట్ బల్లలు, పార్కులో సరిపడా లైటింగ్ కూడా ఏర్పాటు చేసి పార్కును సుందరంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దారు. ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమం చేపడ్డటంతో చుట్టపక్కల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ కి హృదయపూర్వక కృత్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ నర్సింహా మూర్తి, ఎస్సైలు, సిబ్బంది స్థానిక వాకర్స్ పాల్గొన్నారు

## సిద్ధివినాయక ఆలయంలో ఘనంగా సంకీర్తన

జహీరాబాద్, డిసెంబర్ 21)
జహీరాబాద్ సమీపంలోని రేజింతల్ శ్రీ సిద్ధి వినాయక దేవస్థానం 226 వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం నాడు లక్ష పుష్పాలతో అలంకరించి అర్చన జరిపారు. స్వయంభువు గా వెలసిన శ్రీ సిద్ధి వినాయకుడికి వివిధ వర్ణాల పుష్పాలతో అందంగా



అలంకరించి జయంతి ఉత్సవాలను ఘనంగా జరిపారు. ఈ క్రమంలోనే సిద్ధి వినాయక ఆలయం లో జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ బృందం సంకీర్తన కార్యక్రమం నిర్వహించింది.బృందం ఆలపించిన కీర్తనలకు మందిరానికి వచ్చిన భక్తులు సైతం నృత్యాలు చేస్తూ భక్తి భావంలో మునిగిపోయారు. రసరమ్య కీర్తనలకు అనుగుణంగా భక్తులు లయ బద్ధంగా అడుగులు వేస్తూ తన్మయ్యత్వంలో మైమరచిపోయారు. ఈ క్రమంలోనే భక్తులకు గర్భగుడి ప్రవేశం కల్పించి పుష్పార్చన చేయించారు. తదనంతరం భక్తులకు మహాప్రసాదాన్ని అందజేశారు.

# అంగన్‌వాడీల్లో 'ముస్తాబు'

## - క్రమశిక్షణ, పరిశుభ్రత దిశగా అడుగులు









- విజయనగరం:
చిన్నారుల్లో చిన్నప్పటి నుంచే ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించడం, వారిని బడికి వెళ్లేందుకు ఉత్సాహవంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా విజయనగరం జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో 'ముస్తాబు' కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది. అపరిశుభ్రత వల్ల వచ్చే వ్యాధులను అరికట్టడంతో పాటు, చిన్నారుల వ్యక్తిత్వ వికాసానికి ఈ కార్యక్రమం పునాది వేస్తోంది.

**ఏమిటీ 'ముస్తాబు' కార్యక్రమం?**

అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే ప్రతి బిడ్డను ఆరోగ్యంగా, అందంగా సిద్ధం చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం. కేవలం పౌష్టికాహారం అందించడమే కాకుండా, వారి జీవనశైలిలో మార్పు తీసుకురావడానికి అధికారులు ఈ కింది అంశాలపై దృష్టి సారిస్తున్నారు.

**వ్యక్తిగత పరిశుభ్రత:**

గోళ్లు కత్తిరించుకోవడం, స్నానం చేయడం, శుభ్రమైన దుస్తులు ధరించడం.

చక్కని అలంకరణ: తల దువ్వుకోవడం, ముఖానికి పౌడర్ రాసుకోవడం వంటి చిన్న చిన్న పనుల ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెంచడం.

**క్రమశిక్షణ:** ప్రతిరోజూ క్రమం తప్పకుండా బడికి రావడం, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంపై అవగాహన.

**అమలు తీరు - అంగన్‌వాడీ కార్యకర్తల పాత్ర**

జిల్లాలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్యకర్తలు ఉదయాన్నే పిల్లలను సాదరంగా ఆహ్వానిస్తున్నారు. కేంద్రంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'ముస్తాబు కిట్స్' (దువ్వెన, అద్దం, పౌడర్, నెయిల్ కట్టర్ వంటివి) ఉపయోగిస్తూ పిల్లలను ముస్తాబు చేస్తున్నారు.

"పిల్లలు చూడటానికి అందంగా ఉంటే వారిలో బడికి రావాలనే ఆసక్తి పెరుగుతుంది. తల్లిదండ్రుల్లో కూడా తమ పిల్లల పట్ల బాధ్యత పెరుగుతోందని" అంగన్‌వాడీ సిబ్బంది అంటున్నారు.

**కీలక అంశాలు & ప్రయోజనాలు**

పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకరరెడ్డి చొరవతో అక్కడ ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమం ప్రారంభమయ్యింది. కార్యక్రమం లక్ష్యాన్ని గ్రహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్కడి కలెక్టర్ ను అభినందించి, రాష్ట్రమంతటా దీనిని అమలుచేయాలని ఆదేశించారు.

ముఖ్య లక్ష్యం చిన్నారి దశలోనే పరిశుభ్రతపై అవగాహన,
ఆరోగ్య ప్రభావం చర్మ వ్యాధులు, ఇన్ఫెక్షన్ల నివారణ,
సామాజిక మార్పు, గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రతపై చైతన్యం కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యం.

జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా, జిల్లాలోని మారుమూల గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో కూడా ఈ మార్పు కనిపించేలా మహిళా శిశు సంక్షేమ శాఖ (%×జణూ%) చర్యలు చేపట్టింది. దీంతో ఇప్పుడు అంగన్వాడీ కేంద్రాలు పరిశుభ్రతతో కళకళలాడుతున్నాయి.

**నేటి బాలలే రేపటి పౌరులు**



**జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి చిన్నారులకు 'ముస్తాబు' ద్వారా క్రమశిక్షణను, ఆరోగ్యకర అలవాట్లను నేర్పించడం ఒక సానుకూల పరిణామం. ఈ కార్యక్రమం కేవలం అలంకరణకే పరిమితం కాకుండా, ఒక ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడుతుందని జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి పేర్కొన్నారు.**





## బ్లాక్ స్పాట్లు...ప్రమాదాల నివారణకు

# రేడియం టైర్లు

## - రహదారి ప్రమాదాల నియంత్రణకు డెంకాడ ఎస్సై పటిష్ట చర్యలు

డెంకాడ:
మండలంలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సబ్ ఇన్స్పెక్టర్ సన్యాసి నాయుడు పటిష్టమైన చర్యలు చేపట్టారు. సిఐ రామకృష్ణ సూచనలు , ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు సి ఐ రామకృష్ణ మార్గదర్శకత్వంలో ఆదివారం రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ఎక్కడిక్కడ స్టాపర్లను ఏర్పాటు చేయించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం 50 నుండి 100వరకు పెద్ద సైజు టైర్లను ఏర్పాటు చేసి, రేడియం స్టిక్కర్లను అతికించారు. విజయనగరం నుండి విశాఖపట్నంకి వెళ్ళే ఎన్ హెచ్ 26 రోడ్డులో గల బ్లాక్ స్పాట్స్ ఏరియాస్ వద్ద వీటిని ఏర్పాటు చేసారు. మండలంలోని 5వ బెటలియన్ మెయిన్ గేట్ వద్ద అయినాడ కూడలి, జొన్నాడ పైడితల్లి అమ్మవారి గుడి ఎదురుగా జొన్నాడ జంక్షన్ ,మోదవలస కూడలి వద్ద నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగు ప్రదేశాలలో రేడియం స్టికర్స్ టైర్లను ఏర్పాటు చేయించారు. ఎప్పటికప్పుడు రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పిస్తునే బ్లాక్ స్పాట్ల వద్ద రేడియం స్టిక్కర్లను, ఇసుక డ్రమ్ములు, టైర్లను పెట్టీ ప్రమాదాల అడ్డుకట్టకు ముందడుగు వేసారు. మండలంలో అధికంగా ట్రాఫిక్ ఉండే జంక్షన్ల వద్ద అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పాఠశాల వద్ద స్కూల్ జోన్ బోర్డులు ఏర్పాటు చేయించారు. ప్రమాద కూడళ్లు వద్ద అవసరమైన లైటింగ్ సౌకర్యం కల్పించారు. జంక్షన్ల ముందు ఇరు వైపులా అవసరమైన బోర్డులను ఏర్పాటు చేయించారు. లారీలు, ట్రాక్టర్లు, భారీ వాహనాలు, కార్లకు ముందు వెనుక తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు ఉండాలని ఆయా వాహనదారులకు సూచించారు. రహదారులపై రబ్బర్ స్ట్రీప్స్ ఏర్పాటు చేయించారు. రహదారిపై టర్నింగ్ వద్ద రేడియం స్టిక్కర్లతో ఉన్న




టైర్లను ఏర్పాటు చేయించారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వాడకంపై విస్తృత ప్రచారం కల్పించారు. బ్లాక్ స్పాట్స్ వద్ద స్పీడ్ లిమిట్ బోర్డులను, యాక్సిడెంట్ ఏరియాలో స్టిక్కర్లు ఏర్పాటు చేయించారు.





## పోలియో రహిత సమాజం కోసం సహకరించాలి

- నెల్లిమర్ల:
పోలియో రహిత సమాజం కోసం చిన్నారుల తల్లిదండ్రులు సహకరించాలని చైర్ పర్సన్ బంగారు సరోజిని శంకర్రావు కమిషనర్ జనార్ధనరావు అన్నారు. ఆదివారం నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి బాలికోన్నత పాఠశాలలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. వారు చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి పలు అంశాలను తెలియజేశారు. పోలియో రహిత భారతదేశం లక్ష్యంగా ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నగర్ పంచాయతీ అధ్యక్షులు రవ్వ నాని అంగన్వాడీలు సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రెండు చుక్కలు...నుండి నూరేళ్ళు

- పూసపాటిరేగ:
రెండు చుక్కలతో చిన్నారులు నిండి నూరేళ్ళు ఆరోగ్యంగా సుఖ సంతోషాలతో జీవిస్తారని రెల్లివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు భాగ్య రేఖ ,రాజ్ కుమార్ తెలిపారు.ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా రెల్లివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో 0-5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కల మందు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి వివిధ పంచాయతీల పరిధిలో 9 బూత్ లు ఏర్పాటు చేసారు. ప్రతీ బూత్ లో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు , అంగన్ వాడీ కార్యకర్తలు పిల్లలకు చుక్కలమందు వేశారు. రెల్లివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు మొత్తం కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ఇటుక బట్టీలు, కోళ్ళ ఫారాలు అన్నీ ప్రత్యేక బృందంతో అందులో నివసిస్తున్న పిల్లలకు పోలియో చుక్కలు వేయించారు. ఈ కార్యక్రమానికి రెల్లివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న సుమారు 1602 మంది పిల్లలకు గాను ఆదివారం 1567 అంటే 98 శాతం మంది పిల్లలకు పోలియో చుక్కలు వెయ్యగా మిగిలిన వారికి రేపు, ఎల్లుండు అనగా 22,23 తారీఖులలో ఇంటింటి సర్వే చేసి వారికి చుక్కలమందు వెయ్యటానికి ఏర్పాట్లు చేసారు.ఈ కార్యక్రమాన్ని వైద్యాధికారితో పాటు డిప్యూటీ హెచ్ ఈ ఓ శివ , ఆర్ వి రమణ ,, సూపర్ వైజర్లు వర్మా,లలితా వివిధ గ్రామాలను పర్యవేక్షించారు. వివిధ గ్రామాల పరిధిలో 38 మంది కార్యకర్తలు ఆరోగ్య మరియు అంగన్ వాడీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

